

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 03 ఫిబ్రవరి 2024






## మెడికల్ క్యాంపును సందర్శించిన బొర్రా

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు మండలం, కుంకలగుంట గ్రామంలో గత కొన్ని రోజులుగా జ్వరాలు వచ్చి కాళ్ళు, చేతులు నొప్పి వాపులతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కుంకలగుంట గ్రామ జనసేన పార్టీ వారు స్పందించి పల్నాడు జిల్లా కలెక్టర్ ని కలిసి వారికి అర్జీ ఇవ్వగా జెసి డి.ఎం.హెచ్.ఓకి మెడికల్ క్యాంపు నిర్వహించమని ఆదేశించగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ క్యాంపుకు సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు సందర్శించి డాక్టర్ తో మాట్లాడి రక్త పరీక్షలు గురించి అలాగే రోగులను పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, షేక్ రఫీ, జడా అనిల్, నాదెండ్ల నాగేశ్వరరావు, అంపిర్యాని రాజశేఖర్, చిలకా పూర్ణ, గ్రామ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## ఇమ్మడి కాశీనాథ్ పాదయాత్ర 6వ రోజు

శతఘ్ని న్యూస్: మార్కాపురం: వెలిగొండ ప్రాజెక్ట్ మరియు ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ తలపెట్టిన పాదయాత్ర ఆరవ రోజు తర్లుపాడు గ్రామం నుండి బయలుదేరి బొడిచెర్ల, మిట్టమీదిపల్లి, తిప్పాయిపాలెం మరియు చింతగుంట్ల గ్రామాల వరకు చేరుకోవడం జరిగింది. ఈ పాదయాత్రకు జనసేన పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి షేక్ సైదా, సిపిఐ పార్టీ మార్కాపురం నియోజకవర్గ నాయకులు అందే నాసరయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ మార్కాపురం నియోజకవర్గ నాయకులు సుదర్శన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ నాయకులు దూదేకుల మస్తాన్, పటాన్ ఖాన్, మద్దతు తెలిపారు. ఈ పాదయాత్రలో జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 03 ఫిబ్రవరి 2024




## ఐఏఎస్ అధికారులు, అధికార పార్టీ నేతల ఇళ్లకు వెళ్లి వారికి సన్మానం చేయడం సిగ్గుచేటు



శతఘ్ని న్యూస్: తిరుపతి సిటీ: తిరుపతిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారులు లక్ష్మీషా, అతిథి సింగ్ లు అధికార పార్టీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి కలవడం, సన్మానించడం వెనక ఆంతర్యం ఏంటని, కలెక్టర్, కమిషనర్ల వ్యవహార తీరును తప్పుపడుతూ.. జనసేన, టిడిపి నేతలు కిరణ్ రాయల్, ఊకా విజయ్ కుమార్లు శుక్రవారం మీడియా ముఖంగా ప్రశ్నించారు. ఒక మెజిస్ట్రేట్ హోదాలో ఉండి అధికార పార్టీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి కలవడం స్థానిక ప్రజల్లో ఎన్నో అనుమానాలు కలగజేస్తున్నాయన్నారు. రేపు స్థానికంగా పోటీ చేసే అభ్యర్థులను కలిసి శాలువాలు కప్పి సన్మానాలు చేస్తూ వారితో లాలూచీపడితే.. ప్రతిపక్ష నేతలు రానున్న ఎలక్షన్ ఎలా చేస్తారని, అధికార యంత్రాంగం ప్రతిపక్ష పార్టీలకు ఎలా సహకరిస్తుందని ప్రశ్నించారు. జనసేన, టిడిపి లీగల్ టీం సహాయంతో దీనిపై ఎలక్షన్ కమిషన్ దృష్టికి, చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళతామని వాపోయారు. రాష్ట్రంలో ఉన్న ఫలంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఎందుకు మారుస్తున్నారని, ఇలాంటి చర్యలపై ఎలక్షన్ కమిషన్ దృష్టి సారించాలని కోరారు. దొంగ ఓట్లలో అవినీతికి పాల్పడ్డ ఐఏఎస్ అధికారిని గత కొద్దిరోజుల క్రితమే సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అంటే మాకు ఎంతో గౌరవం ఉందని, కానీ మీరు అధికార పార్టీ నేతలకు ఊడిగం చేయడం లాంటి వాటిని జనసేన, టిడిపి పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. రేపు తిరుపతిలో, రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయని అనుమానం వ్యక్తం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళుతూ తనతో ఐఏఎస్ అధికారులను, పారిశ్రామికవేత్తలను వెంటబెట్టుకొని జైలుకు తీసుకువెళ్లారన్నారు. గత ఎన్నికలలో అధికార పార్టీ నేతలు పెద్ద ఎత్తున దొంగ ఓట్ల నమోదుకు పాల్పడ్డారని, ఇప్పుడు కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న వెంటనే ఐఏఎస్ అధికారులు వైసీపీ నేతలను కలవడం చూస్తుంటే ప్రతిపక్ష జనసేన, టిడిపి పార్టీలపై కుట్రలు పన్నుతున్నారేమోనని, ఇలాంటి చర్యలను దీటుగా ఎదుర్కొంటామని అధికార పార్టీ నేతలను సంబంధిత అధికారులను వారు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో లీగల్ సెల్ న్యాయవాదులు విజయభాస్కర్, జనార్ధన్, జనసేన, టిడిపి నేతలు.. నగర అధ్యక్షుడు రాజారెడ్డి, రఘు, గుట్టా నాగరాజు, రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టాలు పేరుతో దోపిడీ



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వంలో టంగుటూరులో పేదలు పట్టాలను నాయకులు దోచుకున్నారని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ ఆరోపించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఇళ్ల పట్టాలు పేరుతో నష్టపోయిన బాధితులుతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కొండేపి జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు నాయకులు కలిసి పట్టాలు పేరుతో పేదలను మోసం చేశారని ఆరోపించారు. లంచాలు తీసుకుని షాడో విఆర్ఓ ఫోర్జరీ సంతకాలతో సోమేపల్లి కల్పనకు నకిలీ పట్టా ఇవ్వటం దుర్మార్గం, షేక్ హుస్సేన్ బీ పేరుతో పట్టా మంజూరు చేసి రికార్డులో పులిచర్ల ధనలక్ష్మి పేరు నమోదు చేయడం అధికారులు నాయకులు దోపిడీ కాదా? అని ప్రశ్నించారు, టంగుటూరు జగనన్న లే అవుట్ లో నష్టపోయిన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకూ జనసేన పోరాటం చేస్తుంది. పట్టా లబ్ధిదారులకు మద్దతుగా శనివారం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆదేశాలు మేరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఫోర్జరీ సంతకాలతో పట్టాలు మంజూరు చేసి అధికారులు ప్రజలను మోసం చేసిన నాయకులను అరెస్టు చేసే వరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తేల్చి చెప్పారు. టంగుటూరులో జగనన్న లేఔట్ లో నష్టపోయిన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు జనసేన పోరాటం చేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం జనసేన పోరాటం చేస్తుంది. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలకు కొండేపి నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామన్నారు. పేదల పేరుతో నాయకులు దోచుకున్న పట్టాలు ఫోర్జరీ సంతకాలతో పట్టాలో బాగోతం వెలుగులోకి తీసుకొచ్చేవరకు లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు జనసేన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న లేఔట్ లో నష్టపోయిన లబ్ధిదారులు సోమేపల్లి కల్పన హుస్సేన్ బి పాల్గొన్నారు.

## నల్లా చిట్టిబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు



శతఘ్ని న్యూస్: అమలాపురం: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు టౌన్ చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షులు నల్లా చిట్టిబాబుని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన అమలాపురం పార్లమెంటరీ గౌరవాధ్యక్షుడు నల్లా శ్రీధర్, అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్ ఏడిద శ్రీను, నల్లా వెంకటేశ్వరరావు, మరియు జనసేన నాయకులు కార్యకర్తలు.

## విజయవంతంగా కొనసాగుతున్న ఇమ్మడి కాశీనాథ్ పాదయాత్ర

శతఘ్ని న్యూస్: మార్కాపురం: వెలిగొండ ప్రాజెక్ట్ మరియు ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ తలపెట్టిన పాదయాత్ర ఐదవ రోజు చినమనగుండం నుండి బయలుదేరి తాడివారిపల్లి, ఉమ్మారెడ్డిపల్లి, నాగెళ్ళముడుపు, మీర్జాపేట, కారుమానుపల్లి మరియు తర్లుపాడు గ్రామాల వరకు చేరుకోవడం జరిగింది. అనంతరం తర్లుపాడు గ్రామం నందు జనసేన ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండాను ఇమ్మడి కాశీనాధ్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.



## కోరుకొల్లు జనసేన సేవాసైన్యం అధ్వర్యంలో కార్యకర్తల సమావేశం



శతఘ్ని న్యూస్: కొరుకొల్లులో గురువారం జనసైనికులు, కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన భవిష్యత్ కార్యాచరణ, పార్టీనీ ఎలా ముందుకు తీసుకొని వెళ్ళాలి.. అంతకు ముందు జరిగిన అసెంబ్లీ మరియు సార్వత్రిక ఎన్నికల్లో.. జనసేన సేవాసైన్యం చేసిన పనులు దాని వలన వచ్చిన ఫలితం.. అలాగే దాని కోసం జనసేన సేవాసైన్యం కుర్రాళ్ళు చేసిన సేవా కార్యక్రమాలు ఇవన్ని.. మీటింగ్ లో చర్చకు రావడం జరిగింది. అలాగే రాబోవు ఎలక్షన్స్ లో మన పాత్ర ఎంటి. విజయం కోసం జనసైనీకులు ఎలా కృషి చేయాలి అని అన్ని పాయింట్స్ నీ చర్చిండం జరిగింది. అలాగే నాయకులు లేని ఈ సమావేశంకి .. జనసేన సేవా సైన్యం వారే నాయకులు వారే సైనికులు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 03 ఫిబ్రవరి 2024











## వైసీపీకి షాక్- జనసేనలో చేరిన దళిత సోదరులు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరంలో వైసిపి నుండి జనసేన పార్టీలో ప్రభంజనంలా వరుస చేరికలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా "బత్తుల" మాట్లాడుతూ.. వైసిపి గెలుపు కోసం పనిచేసిన పాపానికి దళితులు అన్ని రకాలుగా వెనకబడి ఇప్పుడు నరకం అనుభవిస్తున్నారు.! దళిత సోదరుల ఓట్లతో గద్దెనెక్కి, ఇసుక అక్రమ రవాణా ప్రశ్నించినందుకు దళిత సోదరుడికి శిరోముండనం చేయించింది రాజానగరం నియోజకవర్గ వైసీపీ నేతలు కాదా..? దళితుల అభ్యున్నతికై అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తుంది జగన్ రెడ్డి సర్కారు కాదా? రాజానగరం మండలం (నియోజకవర్గం), పల్లకడియం గ్రామంలో.. జనసేన, టిడిపికి మద్దతు పలుకుతూ.. రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో 50 మంది దళిత సోదరులు జనసేన పార్టీలో చేరారు. పార్టీలో జాయిన్ అయిన వారందరికీ జనసేన కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు "బత్తుల". పార్టీలో చేరిన వారిలో వేమవరపు వెంకటేష్, వేమవరపు సుబ్రహ్మణ్యం, విస్కోటి సురేష్, రొక్కాల అజయ్, బొర్రా గోపాలం, సన్నపు సురేంద్ర, ఇజ్జన వీరబాబు, కొండ సత్తిబాబు, గంగులూరి చంద్రశేఖర్, గంగులురి సంతోష్, ఈలి వీరబాబు, కాలి బద్రి, పుట్టి రమణ, బొర్రా చినబాబు, గెడ్డం శ్రీను, రొక్కాల సుబ్బారావు, వేమవరపు నారాయణ, వేమవరపు సురేష్, వేమవరపు సుభాష్, కొండా వెంకన్న, విప్పర్తి శ్రీను, వేమవరపు నాగరాజు, గెడ్డం సూరిబాబు, గెడ్డం వినయ్ మరియు ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## నందలూరు మండలంలో "జనంలో జనసేన"



శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో నందలూరు మండలంలో "జనంలో జనసేన" కార్యక్రమం శుక్రవారం 2-2-2024 ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలో చెన్నయ్యగారిపల్లె, ఎలమరాజు పల్లె, ఈదరపల్లె, దుర్గాపురం లలో జనసేన నాయకులు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు "గాజు గ్లాస్"ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందలూరు జనసేన నాయకులు ఆకుల చలపతి, ప్రశాంత్ భారతాల, తిప్పాయపల్లి ప్రశాంత్, వెలకచెర్ల హరిబాబు, భత్యాల వినయ్, మంటి వెంకటసుబ్బయ్య, పోకూరి మల్లికార్జున, పాలూరు మహేష్, పైడికొండ్ల సునీల్ గౌడ్, చంద్రమౌళి, సుధాకర్, నరసింహ, సుబ్బు, బాలాజీ, వర్ల కార్తీక్, కరీముల్లా, హేమంత్, చిన్నయ్య, నరసింహ, నాని, హరిబాబు మరియు నందలూరు జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం, వీరబల్లి మండల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనసైనికులతో ఆయన మాట్లాడుతూ వైసిపి తట్టా బుట్టా సర్దుకుని దిగిపోవడానికి సిద్ధం మనం వైసిపి నాయకులను ఇంటికి సాగనంపడానికి సంసిద్ధం అసమర్ధ రాక్షస పాలనతో ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దిగిపోవడానికి సిద్ధం జనం మెచ్చే జనం కోరే జనసేన టిడిపి అధికారం అధికారంలోకి రావడానికి సంసిద్ధం ఈ ఎన్నికలలో నియోజవర్గ వ్యాప్తంగా ఓడిపోవడానికి దిగిపోవడానికి వైసిపి నాయకులు కార్యకర్తలు సిద్ధం గెలుపే లక్ష్యంగా పవనన్న మాటే శిరోధారంగా జనసైనికులంతా ఐక్యతతో సంసిద్ధం అంటూ తన ప్రసంగంతో జనసేన నాయకులు మరియు జనసైనికులకు దిశా నిర్దేశం చేసి, వారిని ఉత్తేజ పరిచి కొండంత ధైర్యంతో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.



## పూతలపట్టు జనసేన ఆధ్వర్యంలో మన ఊరు మనసేన



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం: తవణంపల్లి మండలం, వడ్డుపల్లి పంచాయతీలో స్థానిక మండల అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు పూర్ణచంద్ర ఆధ్వర్యంలో "మన ఊరు మనసేన" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్ వడ్డుపల్లి గ్రామం నుండి సుమారు 30 మందిని పార్టీలోకి ఆహ్వానించి, ప్రజల పక్షాన పోరాడుతూ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించే విధంగా అడుగులు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తవనంపల్లి మండల కార్యదర్శులు, రాజశేఖర్, విగ్నేష్ మరియు ఐరాల మండలం ఉపాధ్యక్షులు సానే నవీన్, మండల ప్రధాన కార్యదర్శి తులసి బాబు నాయకులు తులసి, శ్రీకాంత్ మరియు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జనస్వరం క్యాలెండర్ ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: ఎమ్మిగనూరు : జనస్వరం క్యాలెండర్ ను జనసేన పార్టీ నాయకులు రాహుల్ సాగర్ మరియు బజారి నాయుడు కలగట్ల మరియు తిమ్మాపురం గ్రామంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీకి మీడియా పరంగా ఎంతో సహాయ సహకారం అందిస్తున్న పత్రిక జనస్వరం అని, జనసేన పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం ఎక్కడ జరిగినా పూర్తిస్థాయిలో కవరేజ్ ఇవ్వడంలో జనస్వరం పత్రిక ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రషీద్, జమప వేరంజి రామాంజనేయులు, అశోక ఉరుకుంద, లింగప్ప, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శనివారం, 03 ఫిబ్రవరి 2024








## కాకినాడ జనసేన ఆధ్వర్యంలో మేము సిద్ధం కార్యక్రమం

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో డైరీ ఫార్మ్ ప్రాంతంలో కొమ్మన సూర్య ప్రకాష్ మరియు బడిగంటి సురేష్ ఆధ్వర్యంలో మన నివాసానికి ఇంటి స్థలం కావాలి మన కాకినాడ లొనే అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడ్డాకా జగన్మోహన్ రెడ్డి గారు భీంలీలో యుద్ధానికి మేము సిద్ధం అని అన్నారనీ దానికి ప్రతిగా కాకినాడలోని ప్రజలు ప్రతి ప్రాంతం వాళ్ళు మేము సిద్ధం అని అంటున్నారన్నారు. ఆయన యుద్ధానికి ఎందుకు సిద్ధం అన్నారో తెలియదు కానీ, ఇక్కడ మాత్రం మాకు కాకినాడలోనే ఇళ్ళు కావాలి అని అంటూ, మేము కాకినాడలోనే పుట్టి పెరిగామనీ, మాకు ఇళ్ళు కావాలి అని అడిగితే ఎక్కడో కొమరగిరిలో ఇళ్ళని కేటాయించారనీ, 50 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ కడతారనీ, 500 కోట్లు టి.డి.ఆర్ బాండ్లు ఇస్తారనీ మరి మాకు ఇళ్ళు ఇవ్వడానికి డబ్బులు లేవన్నట్లు ఎక్కడో ఇవ్వడమేంటన్నారు. కాకినాడలోనే మాకు ఇళ్ళు కావాలి అని అంటూ నినాదాలు ఇచ్చారు. కాకినాడలోనే ఇళ్ళకోసం మేము యుద్ధం చెస్తామంటూ కాకినాడలోనే ఇళ్ళకోసం జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపుతాం, కాకినాడలోనే ఇళ్ళకోసం ద్వారంపూడిని గద్దె దింపుతాం అని తెలియచెసారు. కాకినాడలోనే ఇళ్ళు కట్టుకునే విధంగా వీరందరికీ జనసేనపార్టీ హామీ ఇస్తోందని తెలియచేసారు. పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో కాకినాడలోని ప్రతి పేదవాడికీ కాకినాడలోనే ఇల్లు ఇస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, సిటి ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, సత్య, నాగ కుమార స్వామి, నాని, కందవిల్లి దుర్గబాబు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వై.సి.పి భూదందాపై యుద్ధానికి మేము సిద్ధం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో దుమ్ములపేట ప్రాంతంలో గంధ నూకరాజు ఆధ్వర్యంలో కాకినాడ సిటిలో వై.సి.పి భూదందాపై యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ అనాదిగా ఈ కుంభాభిషేకం ప్రాంతం స్థానిక మత్స్యకారులకు కేంద్రంగా ఉందనీ, అలాంటి ప్రాంతాన్ని స్థానికుల అభిప్రాయాలకు భిన్నంగా ప్రజాప్రతినిధులు వ్యవహరించడం అంటే ఒకరకంగా వారి గొంతు కోయడమే అన్నారు. ద్వారంపూడిని నేను ఒకటే ప్రశ్నిస్తున్నా ఈ అయిదు సంవత్సరాలలో మీరు చేసిన దోపిడీలకి ప్రత్యక్ష సాక్ష్యమే నేడు ఈకుంభాభిషేకం రేవు అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి గారు శంఖుస్థాపనలు చేసిన స్థలాన్ని కూడా పోర్టుకి అందచేసిన మనిషివి నువ్వు అన్నారు. దుమ్ములపేట వాసులని మోసం చేసిన మనిషిగా చరిత్రలో నిలిచిపోతావన్నారు. సుమారు 500ల కోట్లతో టి.డి.ఆర్ బాండ్లు ఇప్పించావే మరి దుమ్ములపేటలో ఉన్నవారికి కూడా ఇప్పించవచ్చుగా, ఇక్కడున్న వాళ్ళని కొమరిగిరికి పంపించేస్తున్నారు మరి అదే టి.డి.ఆర్ బాండ్లు వీళ్ళకీ ఇప్పించాలిగా అని ప్రశ్నించారు. అలాగే కాకినాడ కుంభాభిషేకం మా హక్కు అన్న దుమ్ములపేట వాసులకోసం జనసేనపార్టీ యుద్ధం చేయబోతోంది అంటూ, జనసేనపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కట్టిన గోడని తీసేసి వీరందరికీ ఇక్కడ రేవు అభివృద్ధిచేస్తామన్నారు. కాకినాడలోనే అతిగొప్ప ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేసి అభివృద్ధి చేసే విధంగా జనసేనపార్టీ బాధ్యత తీసుకుంటాదన్నారు. పవన్ కళ్యాణ్ గారు లోగడ ఏటిమొగలో పర్యటిస్తున్నప్పుడు మత్స్యకారుల అభివృద్ధికి బాధ్యత తీసుకుంటా అని చెప్పడం జరిగిందనీ ఈవేళ దుమ్ములపేట వాసులకు ఒక్కటే చెపుతున్నాం ద్వారంపూడి కాలరాసిన మీహక్కుల్ని మీకు తిరిగి జనసేనపార్టీ ఇస్తాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, సిటి ఆర్గనైజింగ్ శెక్రటరీ మద్దు విజయ్, జనసేన నాయకులు మోస ఏసేబ్,దాసరి వీరబాబు, కొండు దుర్గాప్రసాద్, మారుపిల్లి సతీష్, కోమటి దుర్గాప్రసాద్, దాసరి ఎల్లాజీ, మారుపిల్లి చినా తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి జనసేన పార్టీ నాయకుల సమావేశం



శతఘ్ని న్యూస్: అరకు: అనంతగిరి మండలంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేయడం కోసం నాయకులు కీలకమైననిర్ణయం తీసుకోవడం జరిగింది. అనంతగిరి జనసేన నాయకులు కూర రమేష్. దూరు అఖిల్ కుమార్. బోయిన సుధాకర్. పోడెల బుజ్జిబాబు.జర్ర సుబ్బారావు. వీరమహిళ రత్న ప్రియ. జనసైనికులు పాల్గొన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల మహా సంగ్రామానికి జనసైనికులను సమయుక్తం చేసే కార్యక్రమంలో భాగంగా అరకు నియోజవర్గ జనసేన నాయకులు వివిధ గ్రామాల్లో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు అనంతగిరి మండలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇంచార్జి చెట్టి చిరంజీవి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జనసైనికులు అందరూ ఒక తాటిపై వచ్చే జనసేన తెలుగు దేశం అభ్యర్థి ఎవరైనాప్పటికీ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతగిరి మండల అధ్యక్షుడు. చిట్టం మురళి మాట్లాడుతూ అరకు నియోజకవర్గం లో జనసేన పార్టీ పోటీ లో లేకపోయినా గత నాలుగు సంవత్సరాల నుంచి జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గం లో అనేక పోరాటాలు చేశారని, అనేక ప్రజా సమస్యలపై తమ గళాన్ని విప్పారని ఈ సందర్భంగా తెలియజేశారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అనేక సమస్యలను జనసేన పార్టీ మాత్రమే తీర్చగలుగుతుందని అందువల్ల పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన– తెలుగు దేశం విజయానికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలియజేశారు.

## అనంతపురం అర్బన్ లో మహిళలతో జనసేన మాటామంతి



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం 9వ డివిజన్ భవాని నగర్ లో పర్యటించి ప్రజలతో మమేకమైన స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికి వైఎస్సార్ సీపీ కార్యక్రమాన్ని 9వ డివిజన్ భవాని నగర్ నుంచి ప్రారంభించి ఈ కలనీలో ఎనలేని అభివృద్ధి చేశామని కోట్ల రూపాయలు ఖర్చు చేసామని మీడియా ముఖంగా అపద్దపు మాటలు చెప్పారని కాని మేము ప్రస్తుతం ఇదే భవాని నగర్ 9వ డివిజన్ లో పర్యటిస్తుంటే ఎమ్మెల్యే చెప్పిన మాటలకు ఇక్కడ వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉందని, ఇక్కడ స్థానిక మహిళలు మాకు రహదారులు సరిగాలేవని, మురుగు కాలువల వ్యవస్త దయనీయంగా ఉందని, వీధి దీపాలు లేవని ఇంటి పట్టాలు పేరుకే ఇచ్చారు కానీ అవి ఏ స్థితిలో ఉన్నాయో ఎక్కడ ఉన్నాయో వారికి ఇప్పటికీ తెలియని పరిస్థితులో ఉన్నారని ఈ విధంగా భవాని నగర్ ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే ఎమ్మెల్యే కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని అర్బన్ ప్రజలను అంకెల గారడీతో మోసం చేస్తున్నాడని కనుక ప్రజలు ఈసారి తప్పకుండా జనసేన టీడీపీ పార్టీలకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, స్థానిక డివిజన్ నాయకులు మంజునాథ్, భవాని సాయి, వీరమహిళలు కళ్యాణి, సుమలత, గరులక్షి, సరోజమ్మా, సానియా, చంద్రకళ తదితరులు పాల్గొనడం జరిగింది.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 03 ఫిబ్రవరి 2024




## డాక్టర్ పిల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత మెగా వైద్య శిబిరం




శతఘ్నిన్యూస్: పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం ఎండపల్లి గ్రామం నందు జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉచిత మెగా వైద్య శిబిరం నందు 500 పైచిలుకు ఎండపల్లి గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు వైద్య సేవలు ఉచితంగా పొందడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు బిపి, షుగర్, ఆక్సిజన్ మొదలగు పరీక్షలు నిర్వహించి సంబంధిత వైద్యులచే జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిషన్, గైనకాలజిస్ట్, మొదలగు డాక్టర్లచే పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ ఉచిత సేవలు అందించడం జరిగింది. పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ వైద్యరంగంలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు స్థానంలో ఉందని, ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు మందులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ జగన్ ప్రభుత్వం ఉండడం దౌర్భాగ్యమని, జనసేనపార్టీ రాజకీయపార్టీగానే కాకుండా ప్రజలకు సేవచేయడంలో కూడా ముందుంటుందని జనసేనపార్టీ పిఠాపురం ఇన్చార్జ్ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలమేర వారి సేవా దృక్పథంతో ఇదివరకు అనేక మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. అనేకమంది ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరలలో భారీ ఎత్తున ఆయా పరిసర ప్రాంతాల ప్రజలు అనేక మంది ఈ ఉచితంగా మెగా వైద్య శిబిరంలోని సేవలను ఉపయోగించుకుని ఉచితంగా మందులు కూడా పొందడం జరిగింది, అదేవిధంగా ఈరోజు ఎండపల్లి గ్రామ ప్రజలకు మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఉచితంగా మెగా వైద్య శిబిరం ద్వారా అనేక సేవలు అందించడం జరిగింది అని ఇకమీదట ముందు ముందు కూడా అనేక ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా నియోజకవర్గంలో ఎక్కడ అవసరమైతే అక్కడ అనేక ప్రాంతాలకు వెళ్లి సేవలు అందించడం జరుగుతుందని పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగళ్ళ ఉదయ్ శ్రీనివాస్, దాసరి ఉదయ్ కిరణ్, రాష్ట్ర మత్స్యకార నాయకులు కంబాల దాసు, మచ్చ అప్పాజీ, మురాలశెట్టి సునీల్, వెన్నపు చక్రధర రావు, మచ్చ శ్రీనివాస్, బండి వాసు బాబు, మచ్చ రాజబాబు, మచ్చా రామారావు, గొంతు రెడ్డి అనిల్, మత్స్యకార నాయకులు పల్లెటూరు బాపన్న దొర, మొరాల శెట్టి సునీల్, గరగ సత్యానంద రావు, బొజ్జ గోపికృష్ణ, మొయిల్లా నాగబాబు, రాంశెట్టి రాంబాబు, దుద్దు రాంబాబు, వంక కొండబాబు, గేదెల వెంకటరావు, కొత్తపల్లి రాజు, పలివెల నాని, వీరబాబు, రాంశెట్టి రాంబాబు, రాంశెట్టి సింహాద్రి, మచ్చ సాయి, స్వామి రెడ్డి సాయి, స్వామి రెడ్డి కొండబాబు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## మదనపల్లెలో జనసేన-టీడీపీల ఉమ్మడి ప్రచారం 51వ రోజు



శతఘ్ని న్యూస్: మదనపల్లె నియోజకవర్గం: జనసేన, తెలుగుదేశం ప్రచారంలో భాగంగా 51వ రోజు బెంగళూరు బస్టాండు పటేల్ రోడ్డు సర్కిల్ పరిసర ప్రాంతాల్లో కోలాహలంగా తెలుగుదేశం జనసేన కార్యకర్తల మధ్య ప్రచారం నిర్వహించి ఉమ్మడి అంశాలను ప్రజలకు వివరించడం అయినది ఈ కార్యక్రమం జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మరియు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారంఅనిత పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ గారి అధ్యక్షతన ప్రచారం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దారం హరిప్రసాద్, శ్రీరామ హరిహరన్, వరుణ్ వర్మ, కోట వారి పల్లి ఉదయభాస్కర్, కోటకొండ చంద్రశేఖర్, ఆకుల శంకర గోపాల్, హర్ష, ధరణి, సోను, యాసిన్ చంద్రశేఖర్, పద్మావతి, మరియు పెద్ద ఎత్తున జనసేన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు.

## ఘనంగా ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



శతఘ్ని న్యూస్: పాలకొల్లు: సామాజిక వేత్త, అంబేద్కర్ సాహితి వేదిక రాష్ట్ర కార్యదర్శి, జనసేన జిల్లా నాయకుడు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పాలకొల్లు శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టీడీపీ జనసేన శ్రేణులు ప్రేమ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రామా నాయుడు మాట్లాడుతూ.. ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ పార్టీ కార్యక్రమాలతో పాటు లవ్ పీపుల్ ఫౌండేషన్ అనే సంస్థ ను స్థాపించి గత 13 ఏళ్లుగా అనేకమంది అభాగ్యులకు సేవలు అందిస్తూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నాడని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పలమనేరు జనసేనలో ముస్లిం మైనారిటీల చేరిక



శతఘ్ని న్యూస్: పలమనేరు నియోజకవర్గం: పెద్ద పంజానీ మండలం, దేవిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ సోదరులు శౌకత్, ఉస్మాన్, రషీద్, మస్తాన్, నురుల్ల, ఇబ్రహీం, రఫీ, మా బాషా, మౌల, సికిందర్ , గౌస్, సన, నౌషాద్, నవాజ్, లుకుమన్,జబి, ఫరూక్, లియకత్, వాజిద్, మున్న, సలీం, జాఫర్, ఖాదర్ బాషా, నయీం, జనసేన పార్టీ సిద్ధాంతాలు నమ్మి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దిలీప్ పసుపులేటి ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకోవడం జరిగింది. రాబోయే ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో పెద్ద పంజానీ మండల ఇంఛార్జి రంపాలా శివ, ఉపాధ్యక్షులు సోము శేఖర్, రూరల్ మండల అధ్యక్షులు నాగరాజు, రాయలసీమ కార్యక్రమం కమిటీ సభ్యులు రమేష్, నాయకులు నగేష్, రవి, టీడీపీ నాయకులు మునవార్, గౌస్ లు పాల్గొన్నారు.

## చిత్తడి నేలలను పరిరక్షించుకోకపోతే మానవ మడగడ అసాధ్యం





శతఘ్ని న్యూస్: మండలంలోని ప్రత్తికోళ్లలంక, గుడివాకలంక గ్రామాల్లో ఉన్నటువంటి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కొల్లేరు నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ చిత్తడి నేలల ప్రాధాన్యాన్ని గుర్తించడంతో పాటు వాటి పరిరక్షణ, అభివృద్ధి కోసం కృషి చేయాలని ఇరాన్ లోని రాంసర్ లో 1971లో ప్రపంచ దేశాల మధ్య ఒప్పందం కుదిరిందని ఈ సదస్సులో భాగంగా 2003లో కొల్లేరుని కూడా చిత్తడి నేలలు గా గుర్తించడం జరిగిందని అన్నారు.చిత్తడి నేలలని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని,చిత్తడి నేలలను పరిరక్షించుకోకపోతే మానవ మనుగడ అసాధ్యమని, చిత్తడి నేలలుయొక్క ప్రాధాన్యతను,వాటి పరిరక్షణ, అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కర్తవ్యం గురించి ముఖ్యంగా కొల్లేరు ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు అవగాహన కల్పించి తద్వారా తల్లిదండ్రులకు అలాగే సమాజానికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కొల్లేరు ప్రాంతంలో ఉన్న పాఠశాలలోని విద్యార్థులకు కల్పించడం జరిగిందని తెలిపారు.


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 03 ఫిబ్రవరి 2024


## మద్యపాన నిషేధం పేరుతో మహిళలను మోసం చేసిన జగన్ రెడ్డి



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: శ్రీకాళహస్తి మండలం, కాపు గున్నేరి పంచాయతీలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో వినుత గారికి ఆహ్వానం పలికి ప్రచారం లో పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. చదువుకున్న యువత కి ఉద్యోగాలు లేవు, సి సి రోడ్డు లేవు, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం అస్సలు లేదని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు కిషోర్, ముని కుమార్, వంశీ, తేజ, సురేష్, జన బాలు, బతేయ్యా తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి మండలాధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి "పల్లె పధాన జనసేన" కార్యక్రమంలో భాగంగా రాఘవాపురం, కమ్మవారిపాలెం, పల్లగిరి గ్రామాలను పర్యటించి, అక్కడ ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మూడు గ్రామాల్లోనూ గ్రామ ప్రజలు తంబళ్లపల్లి రమాదేవికి ఘన స్వాగతం పలికారు. రమాదేవి వారి గ్రామానికి రావడం, సమస్యలు అడిగి తెలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ ఈ గ్రామాలలో అధికార వైసిపి ప్రభుత్వం యువతను గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసలుగా మార్చి వారి భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టేస్తోందని, ప్రతి గ్రామంలో మద్యం విక్రయాలు చాలా జోరుగా జరుగుతున్నాయని, గ్రామాలలో ఉండే ప్రజల్లో టిడిపి పార్టీ మద్దతుదారులను, జనసేన పార్టీ సానుభూతిపరులను గుర్తించి వారికి పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు అందకుండా చేయడం, ఇలాంటి సమస్యలను సృష్టించి బలవంతంగా వైసిపి పార్టీకి లొంగేలా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తెలియజేశారని, రాఘవాపురం గ్రామంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నది అనీ, మైనింగ్ నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆర్డర్స్ ఉన్నప్పటికీ, అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని, దానివల్ల రోడ్లు నాశనమవుతున్నాయని ప్రధాన రహదారులు నాశనం అవుతున్నాయని గ్రామంలోకి క్వారీ ద్వారా వచ్చే దుమ్ము ధూళి వల్ల గ్రామస్తులకు చాలా ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారని అన్నారు. వచ్చేది జనసేన టిడిపి ప్రభుత్వమని ఈ అక్రమార్కుల చేతి నుండి ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడి స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయడానికి జనసేన పార్టీ టిడిపి కలిసి కూటమిగా వచ్చే ఎన్నికల్లో మీ ముందుకు వస్తోంది మీరంతా ఆశీర్వదించి అఖండ మెజారిటీతో జనసేన-టిడిపిని గెలిపిస్తే మీ అందరి సమస్యలను పరిష్కార దిశగా మా వంతు మేము కృషి చేస్తామని గ్రామస్తులకు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మవారిపాలెం మరియు పల్లగిరి గ్రామాల్లో జనసేన సిద్ధాంతాలు నచ్చి భారీగా 85 కుటుంబాలు స్వచ్ఛందంగా రమాదేవి సమక్షంలో కండువా కప్పించుకొని పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.




## కడియద్ద గ్రామంలో ఘనంగా జనసేన పల్లెపోరు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం: తాడేపల్లిగూడెం మండలం, కడియద్ద గ్రామ పల్లెపోరులో బాగంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రోజులు దగ్గరకు వస్తున్నాయని అది మీ గ్రామ ప్రజల చేతుల్లోనే ఉందని ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఒక డ్రైనేజీ వ్యవస్థ గాని ఒక రోడ్ల వ్యవస్థ గాని ఒక మంచి నీటి వ్యవస్థ గాని ఏది బాగుపడలేదని అంతేకాకుండా రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులైపాడుతుందని అమాయక ప్రజల ప్రాణాలతో మీ రాక్షస ఆటలు ఇక సాగవని, మద్యం షాపుల్లో డిజిటల్ లావదేవీలు జరగకుండా అవినీతి సొమ్ము మొత్తం ప్యాలస్ తరలింపు నిజం కాదంటారా అని బొలిశెట్టి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, మరియు కడియద్ద జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

